# Inaugural India – EU Maritime Security Dialogue

January 20, 2021

## భారత్ – ఈయూ మొట్టమొదటి మారిటైమ్ భద్రత చర్చలు

జనవరి 20, 2021

భారత్ మరియు యూరోపియన్ యూనియన్ (ఈయూ) తమ మొట్టమొదటి మారిటైమ్ భద్రత చర్చలను 20 జనవరి 2021న వర్చువల్ పద్ధతిలో జరిపాయి. మారిటైమ్ భద్రత పరిస్థితుల్లో జరుగుతున్న పరిణామాలు, ప్రాంతీయ సహకార కార్యకలాపాలు, పరస్పర ప్రయోజనకరమైన అంశాల్లో నెలకొన్న పరిణామాలు అలాగే భారత్ మరియు ఈయూ మధ్య సహకారానికి గల అవకాశాలపై ఈ సంప్రదింపుల్లో అభిప్రాయాలను పంచుకున్నాయి. ఈయూ-భారత్ మారిటైమ్ చర్చలకు యూరోపియన్ ఎక్స్‌టర్నల్ యాక్షన్ సర్వీస్ (ఈఈఏఎస్) పక్షం తరఫున డైరెక్టర్ జోసేక్ బాల్పూర్ట్ నేతృత్వం వహించగా, భారత్ పక్షానికి జాయింట్ సెక్రటరీ సందీప్ ఆచార్య సారథ్యం వహించారు. మారిటైమ్ భద్రత విభాగంలో పరస్పర అవగాహన అలాగే సహకారానికి గల అవకాశాలను పెంపొందించాలని ఈ చర్చల్లో ఇరు పక్షాలు కోరాయి. భారత్-ఈయూ రోడ్‌మ్యాప్ – 2025కు అనుగుణంగా ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇది మరో ప్రధాన అంశంగా నిలుస్తుంది.

**న్యూఢిల్లీ**

**జనవరి 20, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.